Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 17] AMARAVATI, THURSDAY, 23rd MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd March, 2023.

### L. A. Bill No. 17 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH SCHEDULED CASTES SUB-PLAN AND TRIBAL SUBPLAN (PLANNING, ALLOCATION AND UTILIZATION' OF FINANCIAL RESOURCES) ACT, 2013.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1) This-Act may be called the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and-Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Act, 2023, *Short Title and Commencement.*

(2) It shall be deemed to have come into force with effect on and from the 22nd January, 2023.

2. In the Andhra Pradesh Scheduled Castes, Sub-Plan and Tribal Sub- Plan (Planning, Allocation and Utilization of Financial Resources) Act, 2013 (herein after referred to as the principal Act), unless otherwise expressly provided - *Substitution of the words. Act N.o.1 of 2013,*

(i) For the words "Scheduled Castes Sub-plan" wherever they occurs, the words "Scheduled Castes Component" and for the words Tribal Sub-plan" wherever they occurs, the words "Scheduled Tribes Component" shall be substituted.

(ii) for the word "Sub-plan" Wherever it occurs,- the word "Component" shalt be substituted'.

(iiij for the words "total plan outlays /plan outlays /Annual plan" wherever they occurs, the words" allocable budget" shall be substituted.

(iv) for the expression, "SCSP" wherever' it occurs, the expression. " SCC (erstwhile SCSP)" and for the expression "TSP" wherever it occurs, the expression, "STC (erstwhile TSP)" shall be substituted.

Amendment of Long title.

3. In the principal Act, in the long title, for the words "ten years", the words "twenty years" shall be substituted.

Amendment of Section 1.

4. In the principal Act, in section 1, in sub-section (4), for the words "ten years", the words-twenty years"-shall be substituted.

Amendment of Section 2.

5. In the principal Act, in section 2,-

(i) The existing clause (a) shall be renamed as clause (ab) and before clause (ab) so as renamed, the following clauses shall be inserted.

(a) "allocable budget" means the total expenditure in the Consolidated Fund of the State excluding exempted expenditure".

(aa) "exempted expenditure" means the expenditure exempted from the applicability of this Act and includes expenditure on salary, salary Grant in aid, pension, administrative expenditure, charged expenditure, principal repayment and interest payment on account of the State Government's own borrowings and off-budget borrowings by –the State Government Undertakings and any other expenditure-'of 'administrative nature notified by the Government".

6. In the principal Act, in section 5, in the proviso there under, the words "and five year " shall be omitted. Amendment of Section 5

7. In the principal Act, in section 8, for the words "State Plan priorities" the words "State Priorities" shall be substituted. Amendment of Section 8

8. (1) If any difficulty arises in giving effect to the provisions of the Act, the Government may, by order, published in the Official Gazette, make such provisions not inconsistent with the provisions of this Act as may appear to be necessary for removing the difficulty: Power to remove difficulties.

Provided that no order shall be made under this section after the expiry of two years from the commencement of this Act.

(2) Every order made under this section shall be laid, as soon as may be after it is made, before each House of the Legislature.

9. (1) The Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Ordinance, 2023 is hereby repealed. Repeal and savings of Ordinance No. 1 of 2023.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) Act, 2013 is enacted to ensure, accelerated development of Scheduled Castes and Scheduled Tribes with emphasis on achieving equality in the next ten years focusing on economic, educational and human development along with ensuring the security and social dignity and promoting equity among Scheduled Castes and the Scheduled Tribes, by earmarking a portion, in proportion to population of Scheduled Castes and Scheduled Tribes in the State, of the total plan outlay of the State of Andhra Pradesh as the outlay of the Scheduled Castes Sub-Plan/Tribal Sub-Plan of the State and ensuring effective institutional mechanisms for the implementation and for matters connected therewith or incidental thereto;

As per section 1 (4) of the Act, the Act shall cease to have effect after the expiry of ten years from the date of commencement;

The intended objective of the Act is yet to be achieved and therefore, there is a need to extended the Act for a period of another ten years in • order to achieve the objectives of the Act;

The Government of India has done away with the distinction of the expenditure between the "plan & non-plan" categories in the year 2017-18. Therefore, the provisions of the Act which relate to apportionment of plan expenditure in proportion with the SC/ST population and other related such provisions may not be relevant and enforceable today ;

To achieve the objectives as discussed above, Government have been decided to amend The Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) Act, 2013 accordingly;

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision

immediately, the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Ordinance, 2023 was promulgated by the Governor on the 22nd January, 2023.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decisions.

**MERUGU NAGARJUNA,**
MINISTER FOR SOCIAL WELFARE.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub- Plan (Planning, Allocation and Utilization of Financial Resources) (Amendment) Bill, 2023 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**MERUGU NAGARJUNA,**
MINISTER FOR SOCIAL WELFARE.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 17వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ అనుసూచిత కులముల ఉప ప్రణాళిక మరియు గిరిజన ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళికా రచన, కేటాయింపు మరియు వినియోగము) చట్టము, 2013ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అనుసూచిత కులముల ఉప ప్రణాళిక మరియు గిరిజన ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళికా రచన, కేటాయింపు మరియు వినియోగము) (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 22 జనవరి, 2023న మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ అనుసూచిత కులముల ఉప ప్రణాళిక మరియు గిరిజన ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళికా రచన, కేటాయింపు మరియు వినియోగము) చట్టము, 2013 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టముగా పేర్కొనబడు)లో ఇతర విధముగా స్పష్టముగా నిబంధించిననే తప్ప- పదములను ఉంచుట. 2013లోని 1వ చట్టము.

(i) "అనుసూచిత కులముల ఉప ప్రణాళిక" అను పదములు ఎక్కడ వచ్చినను వాటికి బదులుగా "అనుసూచిత కులముల భాగము" అను పదములు మరియు "గిరిజన ఉప ప్రణాళిక" అను పదములు ఎక్కడ వచ్చినను, వాటికి బదులుగా "అనుసూచిత జనజాతుల భాగము" అను పదములను ఉంచవలెను.

(ii) "ఉప ప్రణాళిక" అను పదమునకు బదులుగా అది ఎక్కడ వచ్చినను "భాగము" అను పదమును ఉంచవలెను.

(iii) "మొత్తం ప్రణాళిక వ్యయాలు/ప్రణాళిక వ్యయాలు/వార్షిక ప్రణాళిక" అను పదములకు బదులుగా అవి ఎక్కడ వచ్చినను "కేటాయించదగ్గ బడ్జెట్" అను పదములను ఉంచవలెను.

(iv) "ఎస్‌సిఎస్‌పి" అను పదబంధము ఎక్కడ వచ్చినను దానికి బదులుగా "ఎస్‌సిసి (మునుపటి ఎస్‌సిఎస్‌పి)" అను పదబంధమును మరియు "టిఎస్‌పి" అను పదబంధమునకు బదులుగా అది ఎక్కడ వచ్చినను "ఎస్‌టిసి (మునుపటి టిఎస్‌పి)" అను పదబంధమును ఉంచవలెను.

3. ప్రధాన చట్టపు దీర్ఘ శీర్షికలోని "పది సంవత్సరములు" అను పదములకు బదులుగా "ఇరువది సంవత్సరములు" అను పదములను ఉంచవలెను. దీర్ఘ శీర్షికకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 1వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4)లో "పది సంవత్సరములు" అను పదములకు బదులుగా "ఇరువది సంవత్సరములు" అను పదములను ఉంచవలెను. 1వ పరిచ్ఛేదమునకు సవరణ.

2వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టపు 2వ పరిచ్ఛేదములో,-

(i) ప్రస్తుతమున్న ఖండము (ఎ)ను ఖండము (ఎబి)గా పేర్కొనవలెను మరియు, ఆ విధముగా పేర్కొనిన ఖండము (ఎబి)కి ఎదురుగా ఈ క్రింది ఖండమును చొప్పించవలెను.

"(ఎ) "కేటాయించదగ్గ బడ్జెట్" అనగా, మినహాయించిన వ్యయమును వినాయించి రాష్ట్ర సంచిత నిధిలోని మొత్తం వ్యయము అని అర్థము;

(ఎఎ) "మినహాయించిన వ్యయము" అనగా, ఈ చట్టము వర్తింపు నుండి మినహాయించిన మరియు వేతనముపై వ్యయము, వేతన అనుదానము, పింఛను, పరిపాలన వ్యయము, భరించిన ఖర్చు, రాష్ట్ర ప్రభుత్వము యొక్క సొంత అప్పులకు సంబంధించి అసలు తిరిగి చెల్లింపు మరియు వడ్డీ చెల్లింపు మరియు రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ద్వారా బడ్జెట్‌కు సంబంధము లేని అప్పులు మరియు ప్రభుత్వముచే అధిసూచించబడి పరిపాలన స్వభావముగల ఏదేని ఇతర వ్యయము చేరియుండు ఖర్చు అని అర్థము;".

5వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టపు 5వ పరిచ్ఛేదములోని దాని క్రింద వినాయింపులో గల "మరియు ఐదు సంవత్సరములు" అను పదములను వదలివేయవలెను.

8వ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టపు 8వ పరిచ్ఛేదములోని "రాష్ట్ర ప్రణాళిక ప్రాధాన్యతలు" అను పదములకు బదులుగా "రాష్ట్ర ప్రాధాన్యతలు" అను పదములను ఉంచవలెను.

చిక్కులను తొలగించుటకు అధికారము.

8. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినపుడు ఆ చిక్కును తొలగించు నిమిత్తము ప్రభుత్వము అవసరమని తమకు తోచునట్టియు ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనట్టి నిబంధనలను అధికారిక గెజెటులో ప్రచురించబడిన ఉత్తరువు ద్వారా చేయవచ్చును:

అయితే, ఈ చట్టము అమలులోకి వచ్చినప్పటి నుండి రెండు సంవత్సరములు ముగిసిన తరువాత ఈ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి ఉత్తరువు అది చేయబడిన సాధ్యమైనంత వెంటనే శాసనమండలి యొక్క ప్రతి సదనము సమక్షమున ఉంచవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు. 2023లోని 1వ అధ్యాదేశము.

9. (1) ఆంధ్రప్రదేశ్ అనుసూచిత కులముల ఉప ప్రణాళిక మరియు గిరిజన ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళిక రచన, కేటాయింపు మరియు వినియోగము) (సవరణ) అధ్యాదేశము, 2023 ఇందు మూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు. – కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క మొత్తం ప్రణాళిక వ్యయంలో, రాష్ట్రంలోని అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల జనాభాకు దామాషాలో ఒక భాగాన్ని కేటాయించడం ద్వారా అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులలో భద్రత మరియు సామాజిక గౌరవము మరియు సమధర్మ వృద్ధిని చేకూర్చడంతో సహా ఆర్థిక, విద్యా మరియు మానవ అభివృద్ధిపై దృష్టి సారిస్తూ రాబోవు పది సంవత్సరములలో సమానత్వాన్ని సాధించడంపై నొక్కి వక్కాణిస్తూ అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతుల అభివృద్ధిని త్వరితగతం చేయుటకు వీలు కల్పించడానికి, రాష్ట్రంలోని అనుసూచిత కులముల ఉప ప్రణాళిక/గిరిజన ఉప ప్రణాళిక వ్యయం మరియు అమలుకోసం పటిష్టమైన సంస్థాగత యంత్రాంగముల అవసరమున్నందున మరియు వాటికి సంబంధించిన విషయములు లేదా వాటి అనుషంగికముల కోసం ఆంధ్రప్రదేశ్ అనుసూచిత కులముల ఉప ప్రణాళిక మరియు గిరిజన ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళికా రచన, కేటాయింపు మరియు వినియోగము) చట్టము, 2013ను రూపొందించడమైనది.

చట్టములోని 1(4)వ పరిచ్ఛేదము ప్రకారము, చట్టము ప్రారంభమైన తేదీ నుండి పది సంవత్సరములు ముగిసిన తరువాత అమలు నిలిచిపోనున్నది.

చట్టము యొక్క ఉద్దేశింపబడిన లక్ష్యము ఇంకనూ సాధించవలసి ఉన్నది మరియు అందువలన, చట్టము యొక్క లక్ష్యాన్ని సాధించుటకుగాను, చట్టమును మరో పది సంవత్సరముల కాలావధికి పొడిగించవలసిన అవసరమున్నది.

భారత ప్రభుత్వము 2017-18వ సంవత్సరములో 'ప్రణాళిక' మరియు 'ప్రణాళికేతర' కేటగిరీల వ్యయాల మధ్య విలక్షణత చూపించినది. అందువలన ఎస్‌సి/ఎస్‌టి జనాభాకు దామాషాలో ప్రణాళిక వ్యయం కేటాయింపుకు సంబంధించి చట్టములోని నిబంధనలు మరియు సంబంధిత అట్టి ఇతర నిబంధనలు నేడు సంగతము మరియు అమలుచేయుట సాధ్యము కానివిగా ఉన్నవి.

పైన చర్చించిన విధంగా లక్ష్యాలను సాధించుటకుగాను ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ అనుసూచిత కులముల ఉప ప్రణాళిక మరియు గిరిజన ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళికా రచన, కేటాయింపు మరియు వినియోగము) చట్టము, 2013ను తగురీతిగా సవరించాలని నిర్ణయించినది.

శాసనమండలి ప్రోరోగ్ చేయబడిన అప్పుడు సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని తక్షణమే అమలుచేయాలని నిర్ణయించి, 22 జనవరి 2023న గవర్నరు ఆంధ్రప్రదేశ్ అనుసూచిత కులముల ఉప ప్రణాళిక మరియు గిరిజన ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళికా రచన, కేటాయింపు మరియు వినియోగము) అధ్యాదేశము, 2023ను జారీచేసినారు.

ఈ బిల్లు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టబడి పై నిర్ణయాలను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

**మేరుగు నాగార్జున,**
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ అనుసూచిత కులముల ఉప ప్రణాళిక మరియు గిరిజన ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళికా రచన, కేటాయింపు మరియు వినియోగము) (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

మేరుగు నాగార్జున,
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.